కమ్యూనిస్టు పార్టీల ద్వారానే ప్రశ్నించే తత్వం నేర్చుకున్నాం : ఎమ్మెల్సీ

నవతెలంగాణ- మిడ్జిల్



కమ్యూనిస్టు పార్టీల ద్వారానే ప్రశ్నించే తత్వం, ధైర్య నేర్చుకున్నామని ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. మాదిగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు వాడియాల కృష్ణయ్య అనారోగ్యానికి గురయ్యారు వాడియాల గ్రామంలో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం రాత్రి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశనుండే ఎస్ఎఫ్ఐ లో ఉండి విద్యార్థి సమస్యల కోసం పోరాటం శేషామని తెలిపారు. కృష్ణయ్య దళిత బహుజనుల కోసం ఎంతో పనిచేశారని తెలిపారు.గ్రామాలలో అంటరానితనం, కులవేక్షత భూస్వామ్య వ్యవస్థ పైన చిన్నప్పటినుండే నాటిక ప్రదర్శన ఇచ్చేవరని గుర్తు చేశారు. అనంతరం టీఎన్జీవో జడ్చర్ల తాలూకా అధ్యక్షులు తిరుపతయ్య శాలువా పూలమాలతో గోటి వెంకన్నను ఘనంగా సన్మానం చేశారు. ఆయన వెంబడి అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర నాయకులు సుధాకర్, వస్పూల ప్రవీణ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డల మధు, కంచనపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు, నాయకులు భీమయ్య, రాధాకృష్ణ, రఘు, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్



28-07 జూలై 2023

1

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- బాలానగర్

తుఫాన్ కారణంగా బాలానగర్ మండలంలో గత వారం రోజుల నుంచి కురుస్తున్న తడుపుడు వానకు బాలానగర్ మండలంలో గురువారం నాలుగు ఇల్లు కూలినట్లు తహసీల్దార్ శ్రీనివాస్. ఎస్ఐ శ్రీనివాస్. ఆర్ ఐ వెంకట్ రెడ్డి గంగాధర్ పల్లి లో మూడిన్లు కూలిన పెద్దరే వెళ్లిలో ఒక ఇల్లు నేరళ్లపల్లిలో కూలడానికి సిద్ధంగా ఉన్న ఇల్లును పరిశీలించి అందులో నివాసం ఉంటున్న పెంటమ్మ అనే మహిళను వేరే ఇంటికి తరలించారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు అందించాల్సిందిగా తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు.

కృష్ణ పరవళ్లు

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణానది ఉరకలు పరుగులు పెడుతోంది. కృష్ణా బేసిన్‌లో అత్యధికంగా వర్షపాతం నమోదవుతోంది.805 అడుగుల నుంచి గురువారం సాయంకాలానికి 816.20 అడుగులకు చేరింది. 38 టీఎంసీలకు నీటి నిల్వ ఉంది. 86 వేల క్యూసెక్కుల నీరు వచ్చి శ్రీశైలం రిజర్వాయర్‌లో చేరుతోంది. ఇక జూరాల నుంచి 765.78 క్యూసెక్కుల నీరు ఉంది. విద్యుత్ వినియోగం ద్వారా నీటిని కిందికి వదులుతున్నారు. వారం రోజుల పాటు వరద ఇలాగే కొనసాగితే వారం రోజుల్లో రిజర్వాయర్లు నిండి లిఫ్టుల ద్వారా సాగునీటిని పంట పొలాలకు వదులుతున్నారు. దీంతో రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

- జూరాల నుంచి శ్రీశైలంకు 86 వేల క్యూసెక్కుల వరద
- జూరాల 7 గేట్ల ఎత్తివేత
- కృష్ణబేసిన్‌లో అత్యధికంగా కురుస్తున్న వర్షాలు
- ఆనందంలో అన్నదాతలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జూరాల ఎగువ ప్రాంతం నుంచి 42వేల క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. పూర్తి నీటి సామర్థ్యం 9.657 క్యూసెక్కులు కాగా 8.850 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ఏడు గేట్లనూరిచి తెరిచి 28,697 క్యూసెక్కుల నీరు



కిందికి వదులుతున్నారు.విద్యుత్‌కోసం 45,374 క్యూసెక్కుల నీటిని వాడుతున్నారు. నెట్టెంపాడు750, బీమా 650, ఎడుమ కాల్వకు 390 క్యూసెక్కుల నీటిని వాడుతున్నారు. ముఖ్యంగా భీమాతో పాటు తుంగబద్ర నీటి రాకతో శ్రీశైలం రిజర్వాయరు జలకళను సంతరించుకొంటుంది. వారం రోజులపాటు ఇదే ఉధృతి కొనసాగితే... శ్రీశైలం నించి సాగు నీటి ప్రాజెక్టులకు నీటిని వదలే అవకాశాలున్నాయి. సామశీల, పాతాలగంగ, బీచుపల్లి,కృష్ణనదీ సమీపంలో నదిలో క్రమంగా నీటిమట్టం పెరుగుతండటంతో మత్స్యకారులు చేపల వేటకు వెల్లరాదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సాగుకు సమాయతం

జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పాటు వాగులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా కృష్ణనదికి వరద ప్రవాహం పెరగడంతో రైతులు వరి సాగుకు సిద్ధం అవుతున్నారు. తుంగబద్ర, బీమాతో పాటు కృష్ణానదికి ఉపనది అయిన దుందుబీ నది నిండుకుండను తలపిస్తోంది.చెక్‌డ్యాంలు నిండి తొనికిస లాడుతున్నాయి. దీంతో రైతన్నలు వరి నారు మళ్లను సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే బోరు బావుల కింద నారు పోసిన వారు కరిగేట చేసి వరి నాటేందుకు సమాయతం అవుతున్నారు. ఇక పత్తి, కంది పంటలను సాగు చేసిన రైతులకు వర్షాలతో ఊరట లబిస్తోంది. కల్వకుర్తి,భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడుతో పాటు పెద్ద రిజర్వాయర్ల కింద వరి పంటను రికార్డు స్థాయిలో సాగు చేయనున్నారు.

నిర్వహణ లోపంతో కాల్వలు

ఉమ్మడి జిల్లాలో లిఫ్టుల కింద ఏర్పాటు చేసిన సాగునీటి కాల్వలు నిర్వహణ లోపంతో అధ్వాన్నంగా మారాయి.ముఖ్యంగా కాల్వల్లో జమ్ము, ఇతర మొక్కలు మొలిచాయి. మట్టిపేరుకపోయింది.కట్టలు సైతం కురిసిన వర్షాలకు మొత్తం ధ్వంసమైయ్యాయి. సాగునీరు వదలకముందే... కాల్వల మరమ్మతులు చేయాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. కాల్వలకు నీరు వదలితే... కట్టలు తెగి పంటలకు నష్టం జరిగే అవకాశాలున్నాయి. గతంలో కోడేరు, మిడ్జిల్, ఊరుకొండ పరిధిలో కెఎల్ఐ కాల్వలు తెగి పంట నష్టం జరిగింది. గతం పునరావృతం కాకుండా జాగ్రతలు తీసుకోవాలని పలు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

జడ్చర్ల మున్సిపాలిటీ వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటన



జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాలిటీ వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గత కొన్ని రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా జడ్చర్ల మున్సిపల్ పట్టణ పరిధి 14 వ వార్డు సంజీవయ్య కాలనీ, త్రిశూల నగర్ లో సందర్శించి వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉండి కూలిన ఇండ్లను, మరియు శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలిస్తూ ఇంటి యజమానులను భద్రత ప్రదేశాలల్లో ఉండాలని సూచిస్తూ సౌకర్యం లేని వారిని మున్సిపాల్ పరిధి లో ఉన్న కమిటీ హల్స్ లో మినీ ఫంక్షన్ హాల్ లో ఉండాలని శిథిలావస్థలో ఉన్న ఇండ్ల వారికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , కమిషనర్ మహమూద్ షేక్ , వార్డు కౌన్సిలర్ కోనేటి పుష్పలత నరసింహులు ,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు బీఆర్ఎస్ పార్టీ కమిటీ అధ్యక్షులు శాంతయ్య ,డైరెక్టర్ మచ్చుల శ్రీనివాసులు , సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, నరసింహులు ,మెకానిక్ సత్తయ్య, వార్డు మహిళలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ప్రజా బేరి సభ వాయిదా

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి


ఈనెల 30న కొల్లాపూర్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగనున్న భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు పిసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి తెలిపారు. గురువారం పట్టణంలోని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, పలువురు అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరనున్న సందర్భంగాఈ సభను నిర్వహించాలని అనుకున్నారు. కొల్లాపూర్‌లో నిర్వహించ తలపెట్టిన పాలమూరు ప్రజా బేరి సభ వర్షాల కారణంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు .గురువారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు . మరో రెండు మూడు రోజులు జిల్లాలో అతి నుండి భారీ వర్షాలు కురిచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించడంతో జాతీయ నాయకత్వంతో చర్చించి బహిరంగ సభను వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా ప్రియాంక గాంధీ హాజరై మహిళా డిక్లరేషన్ విడుదల చేస్తారని ఇందుకు మూడు లక్షల మందిని జన సమీకరణ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు గత కొద్ది రోజులుగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే సభ వాయిదా వేయడంతో కాంగ్రెస్ శ్రేణులు నిరాసక్తి నెలకొంది త్వరలోనే పార్టీ అధిష్టానంతో చర్చించి తేదీని ప్రకటిస్తామని తెలిపారు ఈ సమావేశంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నేత రాష్ట్ర కార్యదర్శి బహిరంగ సభ కోఆర్డినేటర్ రంగినేని అభిలాషరావు పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి నాయకులు కిచ్చా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇండ్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం



మహబూబ్ నగర్ : హన్వాడ మండలంలో వేపుర్ గ్రామంలో కూలిన 5 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలంలోని వేపూరు గ్రామంలో భారీ వర్షం కురవడంతో శిధిలావస్థలో ఉన్నటువంటి ఇల్లు కూలిపోవడం వారు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ గారు వెంటనే వేపూరులో గ్రామంలో పర్యటించి ఇల్లు కూలిపోయిన వారిని పరామర్శించడం జరిగిందన్నారు. తన వంతు సహాయం గా కాంగ్రెస్ పార్టీ తరఫున ఆర్థిక సహాయం చేశామన్నారు. ఇప్పటివరకు వేపురు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్స్ ఇల్లు నిర్మించకపోగా వాళ్లని పరామర్శించడం ఇల్లు నిర్మించి ఇవ్వడం మరిచిపోయారని అధికార నాయకులు పై తెరాస నాయకులను విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఇంద్రమ్మ ఇల్లు నిర్మించారని గుర్తు చేశారు ప్రశ్నిస్తే దాడులు కేసులు పెడుతున్నారని గుర్తు చేశారు బాధితులను పరామర్శించి మీ వెంట నేను ఉంటాను అంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ర సీనియర్ నాయకులు బేక్కరి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, డోకుర్ భీమ్ రెడ్డి . మండల అధ్యక్షులు వెంకటయ్య. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏర్పుల నాగరాజు. తాహెర్. షబ్బీర్. టంకర కృష్ణయ్య. యాదిరెడ్డి. వేముల కృష్ణయ్య. రాఘవేందర్. ఎండీ మోయిస్ మైనారిటీ సంజీవ్ కుమార్,అంజలయ్య, చెన్నయ్య, నరసింహులు. పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కులందజేత



హన్వాడ : మండల పరిధిలోని పల్లె ముని కాలనీకి చెందిన రైతు అంజలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అందుకు రైతు బీమా పథకం కింద మంజూరైన ఐదు లక్షల చెక్కును భార్యపద్దమ్మకు గురువారం రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వారి కుటుంబాలను ఆదుకుంటున్నామన్నారు చనిపోయిన కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోతే ఆ కుటుంబం వీధిన పాలవుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఐదు లక్షల బీమా అందజేస్తుందని అన్నారు తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్ మండల నాయకులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప సభ విజయవంతం చేయాలి

మిడ్జిల్ : ఈనెల 30న జడ్చర్ల పట్టణంలో మాదిగ రిజర్వేషన్ సాధన కోసం నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభను మాదిగలు, బహుజనులు విజయవంతం చేయాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ టైగర్ జంగయ్య అన్నారు. గురువారం జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ కోసం ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి చట్ట బద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆగష్టు రెండవ వారంలో ఛలో హైదరాబాద్ లిమాదిగల విశ్వరూప మహాసభలి ను విజయవంతం చేయడం కోసం మాదిగ మరియు ఉప కులాల ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు.ఈనెల 30వ తేదీన జడ్చర్ల పట్టణ కేంద్రానికి మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని మాదిగ ,ఉపకులాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకులు వీరపాకుల పరశురామ్ మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా కో కన్వీనర్ వినోద్ మాదిగ,రంగారెడ్డి జిల్లా కో కన్వీనర్ తుడుం కిరణ్ మాదిగ, ఆరేళ్ళ యాదయ్య మాదిగ, లక్ష్మీ మాదిగ,కోస్గి కుమార్ మాదిగ, యాదయ్య మాదిగపాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- మిడ్జిల్



ఎన్నో సంవత్సరాల నుంచి పే స్కేల్ కోసం వీఆర్ఏలు ఎన్నో ఉద్యమాలు చేసి పే స్కేలు సాధిం చారని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిడ్జిల్ తహసీల్దార్ రాజీవ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం ఎదుట వీఆర్ఏలతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల చైర్మన్ పిట్టే శ్రీశైలం,కో చైర్మన్ కరుణాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు,కోశాధికారి శివ ప్రసాద్,కో కన్వీనర్ ఖాసిం, నాగమణి,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ

నవతెలంగాణ- మిడ్జిల్



బారి వర్షాలు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నం దున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల సిఐ జములప్ప తహసీల్దార్ రాజీవ్ రెడ్డి తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కొత్తూరు, మున్ననూరు , వస్పూల గ్రామాల్లో స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ తో పర్యటించారు రాబోవు రెండు రోజుల భారీ వర్షాలు పడుతున్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్తంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ వచ్చి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం వస్తుందని తెలిపారు. ఇనుప వైర్ లపై గృహిణి లు బట్టలు ఆరవేయరాదు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం వస్తుందని తెలిపారు. ఇంటి పై కప్పుగా వేసిన ఇనుప రేకులను తాకరాదు సూచించారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ,మట్టి గోడలు తో ఉన్న ఇళ్ళలో, ఉధృతంగా ప్రవహించే నాలల దగ్గర ఉండే నివాసలలో ఉండకండి,అవి ఊహించని విధంగా కూలిపోయి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం వస్తుందని తెలిపారు. రైతులు మీ వ్యవసాయ బావుల వద్ద ,బోర్ ల వద్ద కరెంట్ పెట్టె ముందు తడిసిన స్టార్టర్ బాక్స్ లను,ఫ్యూజ్ బాక్స్ లను చేతులతో ముట్టుకోరాదు సూచించారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు సూచించారు.

బీసీ బంధులో అవకతవకలు జర్గితే సహించేది లేదు.

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుతిరుపతి

నవతెలంగాణ-బాలానగర్



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ బంధు పేరుతో బీసీ కులాలు కులవృత్తుల కోసం లక్ష ఆర్థిక సహాయం పతకం పంపిణీ లో అవకతవకలు జరిగాయని సమాచారం. బీసీ బంధు పేదలకు అందడం లేదని,బాలానగర్ లో 140 మందికి పైగా అరిజిదారులు లోన్ కొరకు దరఖాస్తు చేసుకుంటే కేవలం ఇద్దరూ లేదా ముగ్గరికీ ఇస్తున్నారు. గురువారం నవతెలంగాణ తో మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఆయన అన్నారు. అది కూడా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు. దరా?స్తు చేసుకున్న ప్రతి బీసీ సోదరులకు 100000/- రూపాయలు ఇవ్వాలి లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ అర్జీదరులు అందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తాం. మీ పార్టీ కార్యకర్తలకు ఇవ్వాలనుకుంటే మీ పార్టీ ఫండ్ ఇవ్వండి ప్రజల సొమ్మును తో ఆటలాడుకోవద్దని ఆయన అన్నారు ఇప్పటికైనా దరఖాస్తు చేసుకున్న బిసి కులవృత్తుల వారందరికీ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకు ఇవ్వాలనుకుంటే పార్టీ ఫండ్ నుంచి బీసీ కులవృత్తుల పేరుతో పార్టీ కార్యకర్తలకు లిస్టు ఎలా తయారు చేస్తారని ఆయన అన్నారు.

మామిడి నారాయణ సస్పెన్షను ఎత్తివేయాలి

మహబూబ్ నగర్ : రంగారెడ్డి జిల్లా నాదుర్గుల్ గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ మామిడి నారాయణ అక్రమ సస్పెన్షన్ను బెశారాత్తుగ వెంటనే ఎత్తివేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుమర్ల నిరంజన్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ,ఉద్యోగాలలో, వివిధ హోదాలలో ఉన్న మాల ఉద్యోగస్తులను సస్పెన్షన్ పేరుతో పదోన్నతులు ఇవ్వకుండా ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారన్నారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే మామిడి నారాయణ సస్పెన్షన్, మామిడి నారాయణ ను ఏలాంటి కారణము లేకుండా సంగారెడ్డి జిల్లా గురుకులానికి బదిలీ చేయడంతో తన అనారోగ్య రీత్యా బదిలీపై వెళ్లలేనని, నరాలకు సంబంధించిన సమస్యతో ఇబ్బంది పడుతున్నానని తెలిపారు.అయినప్పటికీ దానిపై స్పందించకుండా ఉన్నతాధికారులు ఉద్యోగుల సర్వీస్ రూల్స్ పాటించకుండా. సస్పెన్షన్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో జేఎంఐవి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమాకాంత్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య ఉద్యోగుల సంఘం నాయకులు రామచంద్రయ్య , మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజే అబ్దుల్ కలాం జీవితమంతా దేశ సేవకే అంకితం

- విమానం ఎక్కాలని కలగని... రాకెట్ తయారుచేసిన కలాం
- కలాం వర్ధంతి సభలో మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఏపీజే అబ్దుల్ కలాం తన చిన్నప్పుడు రామేశ్వరంలో పైనుంచి ఎగురుతున్న విమానాలు చూసి అందులో ఒక్కసారైనా ఎక్కాలని చివరికి విమానాలను మించి రాకెట్లను తయారు చేసిన గొప్ప వ్యక్తి అని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ ఆర్వీఎం హాల్ వద్ద పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరం ఆధ్వర్యం లో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...చిన్నప్పుడు తరచూ పాఠశాలకు ఆలస్యంగా వస్తున్నాడని టీచర్ మందలిస్తే... తనకు కేవలం ఒకే జత బట్టలు ఉండడం వల్ల ఉతుక్కుని ఆరిన తర్వాత రావాల్సి వస్తున్నదని అందుకే ఆలస్యం అవుతోందని కలాం తెలపడంతో ఉపాధ్యాయుడు చలించిపోయాడని మంత్రి ఆ మహనీయుడు పడిన కష్టాన్ని గుర్తు చేసుకున్నారు. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందే పేద రోగుల కోసం తక్కువ ధరలో స్టెంట్స్ తయారు చేయడం వల్ల



పేదలకు గుండె వైద్యం తక్కువ ధరలో అందు బాటులోకి వచ్చిందన్నారు. కలాం తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారని తెలిపారు. రాష్ట్రపతి అయినా అత్యంత సాధారణ జీవితం గడిపారని అన్నారు. చనిపోయే వరకు కూడా దేశ యువత కోసం అధ్యాపకునిగా పనిచేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఈ దేశానికి చేసిన సేవ ఎంతో గొప్పదని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రవీందర్, పిల్లలమర్రి సైన్స్ ఫోరం అధ్యక్షురాలు పద్మావతి, ఉపాధ్యక్షురాలు రేవతి, కార్యదర్శి మంజులత, పిఆర్టియు అధ్యక్షుడు నారాయణ గౌడ్, టీఎన్ శ్రీధర్, కరుణాకర్ గౌడ్, శ్రీనివాస్, నీలిమ, సాయిబాబా, ఆనంద్, అక్తర్, వెంకటస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ లో ప్రపంచ స్థాయి డ్రోన్ షో

.. రాష్ట్ర మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ వద్ద ఈనెల 28వ తేదీన ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేస్తున్న డ్రోన్ షో ప్రపంచస్థాయిలో అద్భుతంగా ఉండనుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గతంలో అమెరికా సింగపూర్ దక్షిణ కొరియా ఆస్ట్రేలియా తదితర అభివృద్ధి చెందిన దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రదర్శన జరిగిందని అన్నారు. ఆస్ట్రేలియాకు చెందిన ఆయుష్ టీమ్ ఆధ్వర్యంలో 450 డ్రోన్లతో ఈ ప్రదర్శన ఉంటుందని... ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే శుక్రవారం ప్రదర్శన ఉంటుందని లేదంటే వాయిదా వేస్తామని మంత్రి వెల్లడించారు. తెలంగాణ సెక్రటేరియట్ ప్రారంభోత్సవం సందర్భంగా అత్యద్భుతంగా డ్రోన్ షో నిర్వహించిన ఆయుష్ బృందాన్ని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

'జీపీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి చర్చలకు పిలవాలి'



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడి చర్చలకు పిలువాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు వర్షం సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ ను ముట్టడించారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ముందుగా జేఏసీ నాయకత్వంలో క్రిస్టియన్ పల్లి నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ కన్వీనర్ పి.అరుణ్ కుమార్, జిల్లా జేఏసీ నాయకులు సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్, ఏఐటి యుసి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ గత 22 రోజులుగా జిల్లాలో 16 మండలాల్లో పట్టుదల తోటి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వము మొండి వైఖరి అవలంబిస్తున్నది వారు ఆరోపించారు. ఈ మొండి వైఖరి వీడి గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ తోటి వెంటనే చర్చలు చేసి ముఖ్యమైన డిమాండ్ పరిష్కరించాలని కోరారు. పిఆర్సి జీవో 60 ప్రకారం కనీస వేతనం స్వీపర్లకు 15600, కారో బార్లను బిల్ కలెక్టర్లకు ఇతర స్కిల్ సిబ్బందికి 19500 చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి, పాత పద్ధతిలోనే వివిధ కేటగిరి కొనసాగించాలని కోరారు.ధర్నా అనంతరం జేఏసీ ప్రతినిధి వర్గం జెసికి డిమాండ్ తో కూడిన వినతి పత్రం జిల్లా అదన కలెక్టర్కు, కలెక్టర్ ఆఫీస్ ఏవో కు సమర్పించారు డిపిఓ తో మాట్లాడి స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, వేతనాలు,పెర్మనెంట్ విషయాలు ప్రభుత్వానికి తెలియజేస్తామని జెసి సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో సాంబశివుడు, సీఐటీయూ ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి సిఐటియు జిల్లా నాయకులు రాజ్ కుమార్ తెలుగు సత్తన్న గాలన్న పాండు సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు వెంకటేష్ మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవదానం,గౌడ్, ఐఎఫ్టియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య సురేష్, మైబు ఏఐటిసి గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జెఏసీ చైర్మన్ కురుమూర్తి అరెస్టును సీఐటీయూ ఖండన



మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ కార్మికుల చలో కలెక్టరేట్ సందర్భంగా జెఏసి చైర్మన్ కురుమూర్తి అక్రమ అరెస్టును ఖండించండని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ఖండించారు.గురువారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ల ధర్నా ఉన్నందున ముందస్తుగానే ఉదయం ఏడు గంటల నుంచి నల్లవెల్లి కురుమూర్తి సిఐటియు జిల్లా కార్యదర్శి, జేఏసీ జిల్లా చైర్మన్ గృహనిర్బంధంలోకి తీసుకొని అరెస్టు చేసి ,ఆ తర్వాత రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడ నిర్బంధించడం తీవ్రంగా ఖండించారు. అక్రమంగా అరెస్టు చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు .కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు, వరదగాలన్న మహిళా సంఘం జిల్లా నాయకురాలు వి పద్మ తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు

30న ముస్లిం డిక్లరేషన్ సభ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలోని 14 శాతం ఉన్న ముస్లింలకు ఇచ్చిన హామీలు, వాటి పురోగతిపై 22 అంశాలతో కూడిన ముస్లిం డిక్లరేషన్ సంకల్ప సభ ను ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని హెచ్ కే జి ఎన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ తెలిపారు. గురువారం షాసాబ్ గుట్ట లోని సంఘ కార్యాలయంలో వివిధ ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫారూక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రధానంగా ముస్లింలకు 12 శాతం



రిజర్వేషన్లు కల్పన, నిరుద్యోగ యువకులకు బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా రుణాలు ఇవ్వడం, వక్ఫ్ స్థలాల పరిరక్షణ, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ముస్లింలకు ఏ మాత్రం ఉప యోగంలో ఉన్నాయన్న అంశాలపై చర్చ జరుగు తుందని తెలిపారు. అదేవిధంగా నిర్వీర్య మవుతున్న ఉర్దూ మీడియం స్కూల్స్ , కాలేజ్ లు, ఉర్దూ భాష అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యల పై కూడా సమావేశంలో చర్చిచడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మొహమ్మద్ సలీం, కో కన్వీనర్ స్కైబాబా, ప్రొఫెసర్ అన్సారీ, ప్రముఖ సామాజికవేత్త ఖాలిదా పర్వీన్, కోఆర్డినేటర్ ముహమ్మద్ యూసుఫ్ పర్వేజ్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని విద్యార్థి ,ఉద్యోగ ఉపాధ్యాయ. వివిధ రాజకీయ పక్షాల కార్యకర్తలు, నాయకులు, ముస్లిం ఉలేమాలు , ఇమామ్ లు, .మౌజన్లు , మదర్సా నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టీఎఫ్‌టీయు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ , ఆల్ మేవా జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యర్శులు మొహమ్మద్ ఇశ్రత్ అలి, మొహమ్మద్ అయ్యుబ్,ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ ఖయ్యాం, సిరాజ ఖాన్, ముక్తార్, ఆమైర్ సొహెల్, మిర్జా షోయబ్ బేగ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల వంటా-వార్పు

నవ తెలంగాణ-కొత్తకోట

మదనపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు గురువారం వంటా-వార్పు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 22రోజులుగా సమ్మె చేస్తున్నారని, సమ్మెలో భాగంగా గురువారం కార్మికులందరూ వంటా-వార్పు నిర్వహించారు. ప్రభుత్వము గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి రూ.19,500 వేతనం ఇవ్వాలని, బిల్ కలెక్టర్, కారోబార్, ఎలక్ట్రిషన్ సహాయ కార్యదర్శులుగా



నియమించాలన్నారు. కార్యక్రమంలో పరశురాం, శ్రీనివాసులు, మధు, ఖాదర్, రమేష్, కాశీ, ప్రదీప్, ఘటన శాంతన్న, దస్తగిరి, రాములు, సత్యనారాయణ గౌడ్, పద్మ, లక్ష్మీ, మంగమ్మ పాల్గొన్నారు.

డబ్బాలను తొలగించోదంటూ కలెక్టర్‌కు వినతి



కొత్తకోట : కొత్తకోట పట్టణ కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందు గల ఖాళీ స్థలంలో డబ్బాలను పెట్టుకుని వ్యాపారం చేస్తున్న తమ డబ్బాలు తొలగించొదని గురువారం వ్యాపారులు వినతిపత్రం అందజేశారు. వ్యాపారులు డబ్బాలు తొలగించాలని మున్సిపల్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని వ్యాపారులు వాపోయారు. డబ్బాలను తొలగిస్తే దాదాపు 20కుటుంబాలు వీధిన పడటం తోపాటు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. డబ్బాలు తొలగించే నిర్ణయాన్ని వెనుక తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ భీమన్న నాయుడు, వ్యాపారులు నాగన్న, తిరుపతయ్య, చెన్నమ్మ, నాగ రాజు, నాగమ్మ జి.రాములు, రమేష్, శ్రీకాంత్, మధురెడ్డి, వెంకటేశ్, గణేష్, శీను ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



పెబ్బేరు : ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. గురువారం రెండురోజుల క్రితం పెబ్బేరు పట్టణ పరిధిలోని ఫిషరీష్ కళశాల మార్గలో పీజేపీ కెనాల్ గండిపడి నీరు వృధాగా పోతున్న తరుణంలో గండి పూడ్చి వేత పనులను పరిశీలించారు. అనంతరం వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో పట్టణ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో 1వ, 2వ వార్డులలోని ఇంటింటికి వెళ్లి వార్డులో పాత ఇళ్ళను, శిథిలవస్థలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. కాలనీ ప్రజలను పరామ ర్శించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, ఏదైనా అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని...అలాగే డ్రైనేజీలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు,మేనేజర్ గణేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ యోగేష్ బాబు,సిద్దిరాములు, వసంత్,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ నూతన కమిటీ ఎన్నిక



వనపర్తి : జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గురువారం మహాజన పొలిటికల్ జేఏసీ వనపర్తి జిల్లా నూతన హడక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షులుగా డి.రవిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్.బాలరాజు, ఉపాధ్యక్షులు ఎడవల్లి భాస్కర్, కొమ్ము సామెల్, గొర్ల బాబురావు, కార్యదర్శులు గా చింతకుంట కురుమూర్తి, డీలర్ రాములు, సోషల్ మీడియా జిల్లా ఇన్‌ఛార్జీగా చింతకుంట బీసన్నను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ అధ్యక్షులు రవిప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్డుపై నాట్లు వేసి నిరసన



ఆత్మకూర్ : అమరచింత మండల పరిధిలోని మస్తీపురం గ్రామంలో గురువారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సి.రాజు మాట్లాడుతూ మస్తీపురం గ్రామం గుండా జూరాల ప్రాజెక్టుకు పోయే రహదారి బీటీ రోడ్డును నిర్మాణ పనులు పదేళ్ల క్రితం పుష్కరాల సందర్భంగా నిధులు మంజూరు చేశారు. ప్రజాప్రతినిధుల లోపంతో ఇప్పటివరకు రోడ్డు పనులు పూర్తి చేయలేదన్నారు. గతంలో సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో 3రోజులు నిరాహార దీక్ష చేసిన సందర్భంలో గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు కొంత రోడ్డు నిర్మాణం చేశారన్నారు. 9నెలలు గడుస్తున్నా మిగతా రోడ్డు వేయకపోవడంతో గుంతలమయమై ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఆగిపోయిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో మళ్ళీ పెద్ద ఎత్తున నిరసన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సి.మన్యం, గ్రామ నాయకులు అంజన్న, ఏసు, శివన్న, తదితరులు పాల్గొన్నారు.

పాత ఇళ్లను పరిశీలించిన చైర్మన్లు, అధికారులు



ఆత్మకూరు : ఆత్మకూర్, అమరచింత పట్టణాలలో గురువారం చైర్మన్లు, అధికారులు పాత ఇళ్లను పరిశీలించారు. ఆత్మకూరు పట్టణంలోని 2వ వార్డులు బట్టి పాషకు సంబంధించిన ఇల్లు గత కొన్ని రోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. తక్షణ సహాయం కింద రూ.10వేల ఆర్థిక సహాయాన్ని చైర్మన్ అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల తహసీల్దార్ సింధుజ, మున్సిపల్ చైర్మన్ మంగమ్మ, నాగభూషణం గౌడ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కాజా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ ఇరువురికి గాయాలు

ఆత్మకూరు : మండల పరిధిలోని మోట్లంపల్లి గ్రామ స్టేజి దగ్గర గురువారం రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం దేవరపల్లికి చెందిన గొల్ల మన్యం, గొల్ల నరసింహ బైక్‌పై ఆత్మకూర్ నుంచి దేవరపల్లికి వెళ్తుండగా, మరో బైక్‌పై మొట్లంపల్లి గ్రామ కురువ రాజు, కురువ సోమేశు, కుర్వ బాలస్వామి మొట్లంపల్లికి వెళ్తుండగా వెనుక నుంచి బైక్





ఢీకొట్టడంతో స్వల్ప గాయాలైన తెలిపారు. వీరిలో దేవరపల్లికి చెందిన గొల్ల మన్యంకు తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స కోసం జిల్లా వైద్య ఆసుపత్రికి తరలించారు. మోట్లపల్లి గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భారతదేశానికి మణిపూర్ మచ్చ

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి

నవతెలంగాణ-వనపర్తి

భారతదేశానికి మణిపూర్ మహిళల ఘటన మచ్చ తెచ్చిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు. ఐద్వా వనపర్తి జిల్లా కమిటీ సమావేశం గురువారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆహార భద్రత, ఉపాధి పని, డబల్ బెడ్‌రూమ్ సమస్యలపై చర్చించారు. మణిపూర్ మహిళలకు రక్షణ కల్పించాలని ఒక భారతమాతను నగ్నంగా ఊరేగించడం సిగ్గుచేటన్నారు. మహిళల సమస్యలు తీసుకొని మహిళలను సమీకరణ చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. మణిపూర్‌లో ఆదివాసీ గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించి, సామూహిక అత్యాచారం చేసిన ఘటన దేశానికి తలవంపులు తెచ్చిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో ఘోరంగా విఫలమైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను బర్తరఫ్ చేసి, రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసిందన్నారు. ప్రధానమంత్రి మోడీ పెదవులపై మాటలు చెప్పి తప్పించుకున్నారని విమర్శించారు. మణిపూర్ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ నిస్సిగ్గుగా ఇలాంటి ఘటనలు వందల్లో జరిగాయని, అందుకే బయటికీ తెలియకుండా ఉండటానికే ఇంటర్‌నెట్ సేవలు నిలిపి వేశామని చెప్పడం ప్రజలను విస్మయానికి గురిచేస్తోందని, రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 70రోజులకు పైగా మణిపూర్ తగలబడుతోంది. బీజేపీ ప్రభుత్వం అండతోనే



మైతీ మిలీసియా మూకలు కుకీలు నివసించే గ్రామాలపై మారణాయుధాలతో దాడి చేస్తూ, ఇళ్లలో దూరి మగవారిని చంపి, ఆడవారిని చెరుస్తున్నారు. ఇళ్ళలో విలువైన వస్తువులు దోచుకొని ఇళ్ళను తగులబెడుతున్నారు. పశువులను, పంటను దోచుకున్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారమే 264గ్రామాలు ధ్వంసమయ్యాన్నారు. ప్రాణభయంతో కుకీలు అడవిలో తలదాచుకున్నారు. ఓ గ్రామంపై దాడి జరిగినప్పుడు 5మంది ప్రాణభయంతో పోలీసులను ఆశ్రయించారు. వారిలో ముగ్గురు మహిళలు వారిపట్ల జరిగిన అవమానకరమైన ఘటనే వెలుగు చూసి, ప్రపంచాన్ని కదిలించిందన్నారు. మణిపూర్ లాంటి పరిస్థితి దేశానికి రాకుండా ఉండాలంటే బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ఏ.లక్ష్మి, ఉమా, సహాయ కార్యదర్శి సాయిలీల, కవిత, శివలీల, తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం



కొత్తకోట : మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఎస్సీ కాలనీలో రాజా రమేష్ ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న మండల నాయకులు గ్రామాన్ని సందర్శించి వర్షానికి కూలిన ఇంటిని పరిశీలిం చారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటి యజమానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, తహసీల్దార్ బాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, ఎంపీటీసీ మైబు, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దూత మన్నెంకొండ, మాజీ సర్పంచ్ బాలరాజు, కాలనీ యువకులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-వనపర్తి

గ్రామ పంచాయతీ కార్మికులకు కొన్ని నెలలుగా బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె గురువారానికి 22వ రోజుకు చేరుకుంది. వనపర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసి స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వెంటనే పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బకాయి పడ్డ వేతనాలు ఇస్తామని, ప్రమాద భీమా సౌకర్యం అన్ని గ్రామాల్లో అమలుకు ప్రయత్నం చేస్తామన్నారు. బట్టలు, సబ్బులు, నూనెలు తదితర సౌకర్యాలు వెంటనే అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం, కొత్త బస్టాండు, రాజీవ్ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు ప్రదర్శన చేసి అంబేద్కర్ చౌక్‌లో ముగించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి



నాయకులు మద్దిలేటి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు రామచంద్రయ్య, చంద్రయ్య, హనుమంతు, రాజు, మోహన్, నరసమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వానకు కూలిన మిద్దెలు



రేవల్లి : మండల కేంద్రంలో బుధవారం రాత్రి భారీ కురిసిన వర్షానికి మేడిపూరి కృష్ణయ్య, సత్తార్, అల్లాహుద్దీన్ సత్తార్ ఇండ్లు పారసీకంగా దెబ్బతిని కూలడం తో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. దీంతో నిత్యవసర సరుకులు, దుస్తులు తడిచాయి. ఈ సమయంలో ఇంట్లో ఎవరు లేనందున ప్రమాదం తప్పిందని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఇది గమనించిన తహసీల్దార్ శ్రీరాములు ఇండ్లు కూలిపోయిన వాళ్ళ, కొత్త ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకుంటే పై అధికారుల దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. ఇప్పటివరకు నష్టం జరిగిన వారు ఎనిమిది మంది దరఖాస్తులు చేశారని తెలిపారు. ముందు ముందు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ప్రజలు నిర్లక్ష్యంతో ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు.

అంతర్జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలో ఉమాశంకర్

నవతెలంగాణ-పెబ్బేరు

అంతర్జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో పెబ్బేరు మండలం, వనపర్తి జిల్లా, కంచిరావుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు ఎం.ఉమాశంకర్ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈనెల 23-27 వరకు నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో పాల్గొన్నాడు. భారత జట్టులో వివిధ రాష్ట్రాలకు చెందిన 14మందికి చోటు దక్కింది. వీరిలో తెలంగాణ నుండి ఇద్దరు పాల్గొనగా వారిలో వనపర్తి జిల్లాకు చెందిన క్రీడాకారునికి అవకాశం లభించింది. పాకిస్తాన్,





నేపాల్, మలేషియా, చైనా జట్లపై విజయం సాధించి ఫైనల్‌కి చేరుకున్నారు. ఫైనల్లో బంగ్లాదేశ్ జట్టుతో తలబడి ఓటమిపాలయ్యారు. దీంతో రెండవ స్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకున్నారు. ద్వితీయ స్థానం సాధించిన భారత జట్టుకు షీల్డ్‌తో పాటు సిల్వర్ మెడల్స్‌ను అందజేశారు. అనంతరం వెండి పతకం సాధించిన ఉమాశంకర్ మాట్లాడుతూ నేను భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడానికి కృషి చేసిన తెలంగాణ టార్గెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రేవంత్, ప్రెసిడెంట్ వినోద్‌రెడ్డి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరూ అభినందించారు. అలాగే నాకు అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లడానికి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డికి, మేఘారెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత తేజ వర్ధన్, కబడ్డీ కోచ్ గోపాల్, పీఈటీ కమలాకర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా క్రీడాకారుడు అంతర్జాతీయ స్థాయి పోటీలో పతాకం సాధించడం పట్ల మహబూబ్‌నగర్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నరసింహ, వెంకటేష్ అభినందించారు.

ఏడు గేట్లు ఎత్తివేత



నవతెలంగాణ-ఆత్మకూరు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టుకు గురువారం వరద ప్రవాహం పెరగడంతో ఏడు గేట్లు ఎత్తివేశారు. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిలువ 8.319 టీఎంసీలు ఉన్నది. ఇన్‌ఫ్లో 34వేల క్యూసెక్కులు, కాగా ఔట్‌ఫ్లో 74,848 క్యూసెక్‌లుగా ఉంది. 8యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా సాగునీరు రైతులకు అందిస్తున్నారు.

రైతులకు సహాయాన్ని అందించాలి

- జిల్లా అధికారులకు మంత్రి సూచనలు




వనపర్తి : ఆలస్యంగా కురిసిన వర్షాల వల్ల వరి నాట్లకు కొంత ఆలస్యం జరిగిందని, రైతులకు కావలసిన సహాయాన్ని అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా



వ్యవసాయ అధికారులకు సూచించారు. నేడు ఐడీఓసీ భవనంలో జిల్లా వ్యవసాయ, నీటిపారుదల శాఖలతో పాటు ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువులకు నీరు చేరుతున్నందున రైతులందరూ వరి నాట్లకు మొగ్గుచూపుతారని, వారికి సాంకేతికంగా సరైన అవగాహన కల్పించాలని, అందుకు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోపాలు జరిగిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రిప్ ఇరిగేషన్ వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. రైతులకు ముఖ్యమైన అవసరాలు గుర్తించి ప్రభుత్వం ద్వారా లభించే ప్రోత్సాహకాలను అందించాలన్నారు. వాటిని పొందడం పట్ల వారికి సరైన అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో రైతు వేదికల వద్ద నిరంతరం చర్చ జరగాలని కోరారు. ఇటీవల కురుస్తున్న ముసురు వర్షాలకు పాత ఇళ్లలో, మట్టి మిద్దెలలో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. వారి వివరాలు సేకరించి మున్సిపాలిటీ స్థాయిలో కమిషనర్లు గ్రామస్థాయిలో, మండల స్థాయిలో ఎంపీడీవోలు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి ప్రవాహం ఉన్న రహదారుల కల్వర్టులు, ప్రాజెక్టుల వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయాలని ఎప్పటికప్పుడు డ్రైనేజీ శుభ్రం చేయాలని అంటూ వ్యాధులు ప్రబలకుండా నీటి నిల్వలు లేకుండా చూస్తూ బ్లీచింగ్ పౌడర్ ను ఉపయోగించాలని కోరారు జిల్లాలోని పంచాయతీ అధికారి డి ఆర్ డి ఓ డిఎల్పిఓ గార్లు ప్రతిరోజు గ్రామాలను సందర్శించి నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్, ఐపీఎస్ జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి, అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావు, నీటిపారుదల శాఖ ఇంజనీర్, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్స్, ఆర్అండ్‌బీ ఇంజనీర్లు, మిషన్ భగీరథ ఇంజనీర్ల, జిల్లా వైద్యాధికారి, డీఆర్‌డీఓ, జడ్పీ సీఈవో, జిల్లా వ్యవసాయ అధికారి, ఫైర్ స్టేషన్ అధికారి, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, వనపర్తి తహసీల్దార్ పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



గిరిజన ఆశ్రమ పాఠశాలలో సిఆర్టి ,ఏఎన్ఎం పోస్టులు గిరిజనులకు ఇవ్వాలి

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని అవసరం పాఠశాలలో సీఆర్టిలుగా, ఏఎన్ఎం ఉద్యోగ నోటిఫికేషన్ పోస్టులలో గిరిజనులకి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు దేశనాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.... నగర్ తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్ అదిలాబాదు ఐటీడీఏ పరిధిలో ఏజెన్సీ ప్రాంతంలో సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం 50% గిరిజనుల కేటాయిస్తూ మైదాన ప్రాంతంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో ట్రైబల్స్ కు 80శాతం సీట్లను కేటాయిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు గణేష్ భీమ్లా హరిబాబు భాస్కర్ తదితరులు ఉన్నారు.



వాహనాల వేలంపాటకు అపూర్వస్పందన

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



వివిధ కేసులలో పట్టుబడ్డ వాహనాలకు వేలంపాటలో మోటార్ వెహికల్ వారి ఇచ్చిన ధర కంటే 242 శాతం పెంపుతో వాహనాల వేలంపాట నిర్వహించబడి వేలంపాటకు అపూర్వస్పందన వచ్చిందని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బాలరాజు అన్నారు.గురువారం అచ్చంపేట ఆబ్కారీ కార్యాల యంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన వేలంపాటలో వాహనాల విలువ లక్ష 55 వేలకు గాను 3 లక్షల 18 వేల 500 రూపాయలు అత్యధిక వేలంపాట పాడడం జరిగిందన్నారు. జీఎస్టీ డబ్బులు 57,330 రూపాయలు అదనం కాగా మొత్తం రూపాయలు 3,75,830 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు .

30న ప్రజా బేరి సభ వాయిదా

నవతెలంగాణ- కొల్లాపూర్

మాజీ మంత్రి జూపల్లి క్యాంప్ కార్యాలయంలో టీపీసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి డిసిసి అధ్యక్షులు వంశీ కృష్ణ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిలాష్ రావు గురువారం విలేకరుల సమావేశంలో ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ నెల 30 న జరగాల్సిన ప్రజా భేరి" సభ వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. మళ్లీ పార్టీ అధిష్టానం తో చర్చించి సభ జరిగే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

ఐటీడీఏ, జీసీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు ఏర్పాటు

అచ్చంపేట : ఐటీడీఏ, (జి.సి.సి) గిరిజన కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గం లో మూడు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు గిరిజన కార్పొరేషన్ సంస్థ మేనేజర్ సంతోష్ తెలిపారు. నవ తెలంగాణతో ఆయన గురువారం తో మాట్లాడారు. బల్మూరు మండలంలోని కొండనాగుల,అచ్చంపేట మండలంలోని సిద్దాపూర్ , లింగాల మండలంలోని లింగాల చౌరస్తాలో మూడు చోట్ల హెచ్.పి పెట్రోల్ సంస్థ తో అగ్రిమెంట్ ఒప్పందంతో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పెట్రోల్ బంకుల ఏర్పాటుకు మూడు చోట్ల పది గుంటల భూమి కేటాయించి నట్లు తెలిపారు. పెట్రోల్ బంకులు నిర్మాణం పూర్తయిన తర్వాత చెంచు గిరిజన యువకులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

నూతన భవనానికి నిధులు మంజూరు

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం పరిధిలో అయ్యవారిపల్లి గ్రామంలో గురు వారం పాఠశాల నూతన భవన నిర్మాణానికి 32 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎంపిటిసి మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. అనంతరం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఊర్మిళ యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం, ఏ ఈ సందీప్ రెడ్డి, పాఠశాల చైర్మన్ ఉప్పరి హుస్సేన్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామానికి చెందిన వగ్గు కాశన్న చనిపోయారు. విషయం తెలుసుకొని ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ గురువారం స్వగృహంలో కాశన్న మృతదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన దుబ్బ జంగయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతిని కుటుంబానికి బిఆర్ఎస్ యువ నాయకులు గున్నేళ్ళ శ్రీనివాస్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ,50 కిలోల బియ్యం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామస్తులు లక్ష్మణ్ , అంబేద్కర్ , కిరణ్ , వెంకటేష్ , ప్రవీణ్ , రమేష్ , మల్లేష్ , బాల్ లింగం తదితరులు ఉన్నారు.

ఎండీ హానీఫ్ కు రూ .5 వేల ఆర్థిక సాయం.,

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని కుప్ప గండ్ల గ్రామానికి చెందిన ఎండీ హానీఫ్ అనారోగ్యంతో కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రజా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కుప్ప గండ్ల మాజీ సర్పంచ్, సింగల్ విండో డైరెక్టర్ మొక్తాల శేఖర్ గురువారం ఎండీ హానీఫ్ ను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానని ధైర్యంగా ఉండాలని ఎండీ హానీఫ్ కు శేఖర్ ధైర్యం చెప్పారు.

రైతు బీమా నమోదు ఆగస్టు 5 చివరి తేదీ

కందనూలు : రైతు బీమా పథకం నందు నాగర్ కర్నూల్ జిల్లాలో 53427 రైతులకు గాను ఇంకాను 45 641 మంది రైతుల ఇంకా తమ యొక్క పేర్ల నమోదు చేసుకోలేదని అందుకుగాను ఐదు ఆగస్టు చివరి తేదీలోగా మరియు తదుపరి గడువు పొడిగింపు ఉండదని పి వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి నాగర్ కర్నూల్ తెలిపారు. రైతు బీమా నమోదు పారాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర లేదా దగ్గరలోని మీసేవ కేంద్రాలలో రైతులు పొంద వచ్చని తెలిపారు రైతు బీమా నమోదుకై రైతు తన యొక్క పట్టాదారు పాస్ పుస్తకం రైతు యొక్క ఆధార్ కార్డు బ్యాంకు పాస్ పుస్తకం మరియు నామిని యొక్క ఆధార్ కార్డుల యొక్క జిరాక్స్ పత్రాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి కి సమర్పించి నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

డ్రైవింగ్ లైసెన్స్ కోసం పెరుగుతున్న దరఖాస్తుదారులు..

నవతెలంగాణ- కందనూలు

ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తమ ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి రోజూ రోజూ కు అపూర్వ స్పందన లభిస్తుంది.. గురువారం చాలా సుదూర ప్రాంతాల నుండి వర్షం లెక్కచేయకుండా వస్తున్న యువతి యువకులకు ఈరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2బి30 గంటల వరకు భోజన వసతి కల్పించి. యువతి యువకులు 1500 మంది యువతీ యువకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయనికి చేరుకొని తమ డ్రైవింగ్ లైసెన్స్ కొరకు అప్లై చేసుకున్నారు, భోజనం చేసి వెళ్ళారు, ఆగస్టు 2వ తేదీ చివరి తేది కాబట్టి రోజూ రోజుకు దరఖాస్తులు పెరుగుతున్నారు అని తెలిపారు ,ఫారాలు అందజేయడం 2వ తేదీ వరకు ఎంత మంది వస్తె అంతమందికి ఫామ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.



ఘనంగా మొహరం వేడుకలు

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో హిందూ ముస్లింల సఖ్యతకు చిహ్నమైన మొహరం వేడుకలు గత రెండు రోజుల నుంచి మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాలలో ముమ్మరంగ నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని తెలకపల్లి, రాకొండ, గౌరెడ్డిపల్లి, బొప్పల్లి, చిన్న ముద్దునూరు, గట్టునెల్లికూరు, గౌరారం తదితర గ్రామాలలో మొహరం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి తమ ఇండ్లకు వచ్చిన సవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి కానుకలు సమర్పిస్తున్నారు. భక్తులు వివిధ వేషధారణలతో సవర్ల ముందు ఆడుతూ పాడుతూ ప్రజలను అలరిస్తున్నారు.

దిగిరాని కూరగాయల ధరలు..

- కొనలేకపోతున్న సామాన్య ప్రజలు
- టమాట కిలో 140, పచ్చిమిర్చి కిలో 160



నవతెలంగాణ- కల్వకుర్తి

కూరగాయల ధరలు రోజురోజుకు మరింత పెరుగుతున్నాయి నెల రోజులుగా అన్ని రకాల కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటడంతో పేద మధ్యతరగతి ప్రజలు వాటిని కొనడానికి ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు మరింత తోడు కావడంతో కూరగాయల ధరలు మరింత పెరిగాయి. నిన్న మొన్నటి వరకు కిలో 100 రూపాయలు ఉన్న టమాట ధర నేడు ఏకంగా 140 రూపాయలకు చేరుకుంది. 140 రూపాయలకు కిలో ఉన్న పచ్చిమిర్చి ఏకంగా నేడు కిలో పచ్చిమిర్చి 180 రూపాయలకు చేరుకుంది. వాటి ధరలు అలా ఉంటే బెండ, వంకాయ, ఆలుగడ్డ, తదితర కూరగాయల ధరలు సైతం భారీగా పెరిగాయి. గత నెల రోజులుగా పెరిగిన ధరలతో పేద తరగతి ప్రజలు వాటిని కొనుగోలు చేయలేక గొడ్డుకారంతో సరి పెట్టుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇదే అవకాశాన్ని ఆసరాగా తీసుకొని మధ్య దళారీలు కూరగాయల ధరలు మరింత పెంచి విక్రయిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు

యువతకు ఆదర్శం ఏపీజే అబ్దుల్ కలాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

యువతకు ఆదర్శం మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ పౌరుడిగా దేశానికి వన్నె తెచ్చి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా తనకున్న మేధస్సుతో సైంటిస్టుగా, రాష్ట్రపతిగా సేవలు అందించి వారి ఒక్కొక్క మాట యువతలో స్పూర్తి నింపారని అని పేర్కొన్నారు. భారతదేశం అంటేనే సెక్యులరిజానికి నిలయం అని చాటిచెప్పిన గొప్ప మేధావి అని, మహనీయుల ఆశయాలను నెరవేర్చడం కోసం ప్రతి ఒక్కరు ఇతరులలో స్పూర్తి నింపే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా మండలాల పార్టీల అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, రవీందర్ రెడ్డి, రవీందర్, కౌన్సిలర్ రమేష్ రావు, నాయకులు చుక్కారెడ్డి, రహమాత్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



త్వరలోనే ఉల్పర - మొల్గర మధ్య వంతెన నిర్మాణం : ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం పరిధిలో దుందుబి వాగుని సందర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గారు మొల్గరా ఉల్పర మధ్యన ఉన్న దుందుబి వాగు కాజువే వద్దకు గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సందర్శించి అక్కడ రైతులు పట్టిన చాపలను బహుమతిగా ఇచ్చి ప్రభుత్వం ఇక్కడ నిర్మిస్తున్న బ్రిడ్జి కొరకు 35 కోట్ల రూపాయలు విడుదల చేసిన బాలరాజు గారికి ఈ రెండు మండలాల ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ 35 కోట్ల రూపాయలతో బ్రిడ్జి అతి త్వరలో ప్రారంభం చేస్తాం పనులు స్టార్ట్ అయితే ఇక్కడ ఉండే ప్రతిపక్ష పార్టీలకు స్థానం ఉండదని లేనిపోని అబండాలు మోపుతూ ప్రభుత్వము విడుదల చేసిన జీవోను గూడంగా దొంగ జీవో అనే మాట్లాడే స్థితికి వచ్చిరంటే వీళ్లకు మతిస్థిమితం పోయి పరిపాలనని అడ్డుకోవాలని చూస్తున్నారని, ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఉప్పునుంతల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్రావు ఉల్పర సర్పంచి రామకృష్ణారెడ్డి మొల్గర సర్పంచ్ శ్రీనివాసులు ఉల్పర శ్రీనివాసులు వివిధ గ్రామాల ప్రజలు రైతులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

వర్షాభావ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సహాయ చర్యలు చేపట్టాలి

కందనూలు : వర్షాభావ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళీసై సౌందర రాజన్ రాజ్ భవన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూలు జిల్లా శాఖ సెక్రటరి సి.రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డి.కుమర్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమిళ సై సౌందర రాజన్ మాట్లాడుతూ... వర్షాలు ఎక్కువగా ఉన్నందున సాదారణ జనజీవనం ఇబ్బంది పడుతున్నారని రెడ్ క్రాస్ వాలంటీర్లు తక్షణ సహాయం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు..కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరి రమేష్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి/ రెడ్ క్రాస్ చైర్మెన్ డా సుధాకర్ లాల్ ఉన్నారు.



పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో రెండు రోజుల పాటు పర్యటించిన ఆడిషనల్ కలెక్టర్ లోకల్ బడి కుమార్ దీపక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నా కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ మేరకు గురువారం మండల పరిధిలోని మంచాలకట్ట, మల్లేశ్వరం,యాంగపల్లి తండా, గోపాలపూర్ ఆయాయ గ్రామాల్లో రెండు రోజుల పాటు పర్యటించి పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, సెగ్రికేషన్ షెడ్, వర్షాలకు ఎక్కడైనా కూలిపోయిన ఇండ్లు ఉన్నాయని సమాచారం తీసుకోన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, ఎంపీఓ భారత్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు దామోదర్ గౌడ్,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

కందనూలు : రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలో 24 గంటల హెల్ప్ లైన్ కంట్రోల్ రూం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ నేడోక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తు న్నాయి కాబట్టి రానున్న రెండు రోజులు జిల్లాలో సైతం మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వర్షాల వల్ల ఎదైన ఇబ్బందులు తలెత్తితే వెంటనే హెల్ప్ లైన్ కంట్రోల్ రూం నెంబర్ 9866756825కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు.

కందనూలు : రాబోయే రెండు రోజులు నాగర్ కర్నూల్ జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ నివేదిక ఇచ్చినందున ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. వారం రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఆర్డీవో లు, ఇరిగేషన్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఆర్డీవో లు, తహశీల్దార్లు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ సుపరిండెంట్ లు జాకీర్ హుస్సేన్, రవికిరణ్, డి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



'పాలమూరు ప్రజా భేరిలో బీసీ మహిళకు టికెట్ ఇవ్వాలి '

కొల్లాపూర్ రూరల్ : రేపు జరగబోయే కాంగ్రెస్ పార్టీ పాలమూరు ప్రజా భేరిలో బీసీ మహిళకు టికెట్ ఇవ్వాలని, మహిళ డిక్లరేషన్ అంటూ గొప్పలు చెప్పుకోవడం కాదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసులు అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీల ఆత్మగౌరవ సభ నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసులు, టీపీసీసీ మహిళ కార్యదర్శి తిరుపతమ్మ, టీడీపీ నియెజకవర్గా అధ్యక్షుడు డాక్టర్ పగిడాల శ్రీనివాసులు, అదిరాల యాదన్న గౌడ్, కట్ట శ్రీనివాసులు పాల్గొన్నారు. బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. జెండాలు పట్టి ఉరుఊరు తిరుగుతూ ప్రచారం చేసి ఓట్లు వేస్తే అధికారం చేపట్టి బానిస బ్రతుకులు చేస్తున్నారని ఆయన అన్నారు. బహుజనులకు టికెట్ ఇవ్వకపోతే తిరుగుబాటు చేస్తామని ఆయన హెచ్చరించారు. బీసీలకు రాజ్యాధికారం వస్తేనే పేద బడుగుబాలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ మహిళ కార్యదర్శి కటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ అన్నారు.

'నామినేటెడ్ పదవులను అమ్ముకున్న దరిద్రమైన చరిత్ర గువ్వలది.. ,

నవ తెలంగాణ- అచ్చంపేట



ఎమ్మెల్యే అనే అహంకారంతో తన పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులను అమ్ముకున్న హీనమైన, దరిద్రమైన చరిత్ర ఎమ్మెల్యే గువ్వల బాలరాజుది అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వాస్తవానికి ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలో పనిచేసిన నాయకులకు స్థానికంగా ఉన్న నామినేటెడ్ పదవులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. కానీ చరిత్రలో ఎక్కడలేని విధంగా అచ్చంపేట నియోజకవర్గంలో జాతీయ పదవులైన నామినేటెడ్ పదవులు మార్కెట్ కమిటీ చైర్మన్, మునిసిపల్ చైర్మన్, ఉమామహేశ్వర కమిటీ చైర్మన్ , మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్, ఇలా అనేక రాజకీయ పదవులను ఎమ్మెల్యే డబ్బులకు అమ్ముకున్నాడని ఆరోపించారు.విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ వై శ్రీనివాసులు,సీనియర్ న్యాయవాది రాజేందర్, కటకం రఘురాం, కౌన్సిలర్ గౌరీ శంకర్, మాజీ సర్పంచ్ హరిచంద్ర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల, మాజీ ఎంపీపీ రామనాథం, తదితరులు పాల్గొన్నారు.

'జీపీకార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ను ముట్టడిస్తాం '

కందనూలు : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా నుంచి గ్రామపంచాయతీ కార్మికులు భారీ ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 22 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజ నేయులు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు, ఈశ్వర్ ,జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ,మల్లేష్ జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ , గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ కురుమయ్య నిరంజన్ సుల్తాన్ బాలస్వామి రాములు బాలస్వామి ఐద్వా జిల్లా నాయకురాలు నిర్మల, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు బాలస్వామి, కురుమయ్య, రాము, శివరాములు ,వీరేంద్ర జిల్లా కోశాధికారి చిట్టెమ్మ ,అలివేలు, రేణుక ,బంగారమ్మ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ధర్నాకు వెళ్లిన జీపీ నాయకులు

కల్వకుర్తి : సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ప్రజాసంఘాల నాయకులు జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు.

వంగూర్ / చారగొండ : మండల కేంద్రము లో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి వంగూరు చారగొండ గ్రామ పంచాయతీ కార్మికులను నాగర్ కర్నూల్ కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో లక్ష్మయ్య రాములు కృష్ణయ్య సాయిలు దీప్లా నాయక్ పద్మ సత్తయ్య లింగయ్య మల్లయ్య నర్మదా గెలవమ్మా ముత్తయ్య తదితరులు ఉన్నారు.

అచ్చంపేట రూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ నాగర్ కర్నూల్ చలో కలెక్టరేట్ కు బయలుదేరిన అచ్చంపేట పదర మండలాల గ్రామపంచాయతీ కార్మికులు, సీపీఐ(ఎం) పార్టీ మండల, జిల్లా బాధ్యులు ఎస్ మల్లేష్, ఏ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నుంచి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు బయలుదేరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, లక్ష్మి, పెంటమ్మ, సాలమ్మ, ఈశ్వర్, కృష్ణయ్య, మమియ, లక్ష్మిచిన్నమ్మ, అమ్ములమ్మ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాని పరామర్శ

నవతెలంగాణ -వంగూరు

వంగూర్ మండలం జాజాల గ్రామంలోని ఆంధ్రజ్యోతి విలేకరి తండ్రి పెరముల చెన్నయ్య అనారోగ్యంతో తెల్లవారుజామున చనిపోయారు. అది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు జాజాల గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి రామకృష్ణారెడ్డి లక్ష్మణ్ శ్రీను సహదేవ్ రమేష్ గౌడ్ అవిటి నాగేష్ చంద్రయ్య తదితరులు ఉన్నారు.

డ్రం సీడెర్ పద్ధతిలోలో విత్తనం వేసుకోవాలి

నవతెలంగాణ -బల్మూరు

తుమ్మన్ పేట రైతు వేదిక యందు రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్తుతిలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతుల పైన రైతులతో ఏవో మహేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొక్క జొన్న లో నిలిచిన నీటిని తీసివేసి పై పాటుగా యూరియా,పొటాష్ ఎరువులను వేసుకోవాలిపత్తి లో ఆకులు ఎరుపుదనం రాకుండా మెగ్నీషియం సల్ఫేట్ లేదా పొటాషియం నైట్రేట్ స్ప్రే చేసుకోవాలి.డ్రం సీడర్ - వరి నారు ఇంకా పోయని రైతులు డ్రం సీడెర్ పద్ధతిలో లో విత్తనం వేసుకోవాలని సూచించారు.పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం - ఆసక్తి ఉన్న 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు మామిడి జామ వంటి పండ్ల తోటల పెంపకానికి ధరకాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతులు తమ గ్రామ లోని ఉపాధి హామీ సిబ్బంది లేదా గ్రామ సెక్రటరీ లేదా ఏఈఓ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిర్పతి రావు ,ఎంపీటీసీ సురేందర్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మయ్య, ఏఈఓ షైనీ,మండల వ్యసాయాధికారి మహేష్ కుమార్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

వెల్దండ గ్రామ గౌడ సంఘం కమిటీ ఎన్నిక..

నవతెలంగాణ -వెల్దండ

వెల్దండ గ్రామ గౌడ సంఘం కమిటీనీ మండల గౌడ సంఘం అధ్యక్షులు మట్ట వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన గురువారం జరిగిన గౌడ సంఘం గ్రామ కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . గ్రామ అధ్యక్షులుగా అధ్యక్షులు మట్ట ఆంజనేయులు గౌడ్ , ఉపాధ్యక్షులు పాల శ్రీను గౌడ్ , గౌడ యూత్ అధ్యక్షులు మట్ట శివ గౌడ్ , ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీశైలం గౌడ్, కోశాధికారి మట్ట రవి గౌడ్ ,ప్రచార కార్యదర్శి మట్ట వెంకటయ్య గౌడ్ , కార్యవర్గ సభ్యులు గా మట్ట కృష్ణ గౌడ్ , మట్ట శంకరయ్య గౌడ్ , మట్ట నిరంజన్ గౌడ్ , మట్ట నరేష్ గౌడ్, మట్ట వెంకటయ్య, లక్ష్మయ్య గౌడ్ ,అశోక్ గౌడ్, రఘు , శేఖర్ గౌడ్,కొమురయ్య ,నాగయ్య ,మదన్ , వెంకటయ్య,శేఖర్ ,చంద్రకాంత్ ,ఆనంద్, మహేష్,భరత్‌గౌడ్ శ్రీశైలంగౌడ్, నాగేందర్ మట్ట మహేష్ ,రామకృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

నూకల శంకర్ బాబుకు డాక్టరేట్

నవతెలంగాణ-అచ్చంపేట

సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురికి స్పూర్తిగా నిలుస్తున్న ఏజెన్సీ గ్రామమైన ధారారంకు చెందిన సామాజికవేత్త, నూకల రాజమనెమ్మ ఫౌండేషన్ చైర్మన్ డా. నూకల శంకర్ బాబు గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఢిల్లీ లోని హెవాప్ థెలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్సిలర్, ప్రొఫెసర్ దావీదు పౌల్, కో ఫౌండర్, వైస్ ఛాన్సిలర్,ప్రొఫెసర్ డాక్టర్ పాండు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని చిక్కడపల్లి గల త్యాగరాయ గాన సభ భవనంలో వివిధ సేవానిరతితో కళ, సాహిత్య, సామాజిక రంగాలలో విశిష్ట సేవలు అందించిన కళాకారులు, సామాజిక కార్యకర్తలు చేసిన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ పురస్కారం 2023ను గురువారం అందజేశారు. అందులో భాగంగా హైదరాబాద్ లోని చిక్కడపల్లిలో గల త్యాగరాయ గాన సభలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. డాక్టర్ ఆఫ్ బెస్ట్ సోషల్ సర్వీస్ పురస్కారాన్ని శంకరబాబుకు తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ మంత్రి ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఐడిసి చైర్మన్ వేణుగోపాల చారి గౌరవ డాక్టరేట్ ను అందజేసి సత్కరించారు. నూకల రాజమన్నెమ్మ ఫౌండేషన్ ద్వారా మారుమూల ప్రాంతాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ సహాయ సహకారాలు అందజేస్తూ చేసిన సేవలను నల్లమల వాసి శంకరబాబుకు గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేసి గౌరవించింది డాక్టరేట్ పొందిన శంకర్ బాబు మాట్లాడుతూ ఈ పురస్కారం తనకు ఉత్తేజాన్ని ఇవ్వడంతో పాటు బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. శంకర్ బాబుకు పురస్కారం రావడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.

బాధితుడికి చెక్కుందజేత

నవతెలంగాణ - కొల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి సహాయ సహకారాలతో కొల్లాపూర్ ప్రాంత నిరుపేదలకు వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎంతోమందికి సాయం చేశారు.అందులో భాగంగా కొల్లాపూర్ మండలం జవాయిపల్లి గ్రామానికి చెందిన బేబినేని ఎల్లమ్మ , బేబినేని బీరయ్యలి ఆరోగ్య పరిస్థితికి సంబంధించి లక్ష 50 వేల రూపాయల చెక్కును.. కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి అందించారు.

బీఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు

తెలకపల్లి : గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశంతో గ్రామాలలో ముమ్మరంగా బిఆర్ఎస్ బూత్ కమిటీలను ఏర్పాటు సింగిల్ విండో చైర్మన్ డి భాస్కర్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని కారువంగా గ్రామంలో గ్రామ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లో స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

కూలిన మట్టి మిద్దె

కొల్లాపూర్ రూరల్ : బంగారు తెలంగాణ ఏర్పడి తొమ్మిది ఏళ్ల గడుస్తున్న డబుల్ బెడ్ రూమ్ లులి కాదు కదా కనీసం లిడబ్బా ఇండ్లులి కూడా లేవు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్ల గడుస్తున్నా ఇప్పటివరకు గ్రామాల్లో నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు ఇకముందు ఇస్తారని కూడా నమ్మకం లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,కేసీఆర్ చెప్పే మాటలు నీటి మీద రాతలుగా ఉన్నాయని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల కేంద్రంలో గల లియన్మన్ బెట్ల గ్రామంలో గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్త మాలే జ్ఞానేందర్ గౌడ్‌లి వారసత్వంగా వచ్చిన ఇంటిలో నివసిస్తున్నాడు ఆ మట్టి మిద్దె కూలిపోయింది. వివరాల్లోకి వెళితే మాలే. జ్ఞానేంద్ర గౌడ్ ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతనికి గ్రామంలో సెంటు భూమి కూడా లేదు, రోజువారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. తెలంగాణ ఉద్యమంలో కూడా కీలకంగా పనిచేశాడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా గ్రామంలో స్థానిక ఎన్నికలలో వార్డు మెంబర్ గా కూడా పోటీ చేశాడు, ప్రస్తుతం కూడా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తగా గ్రామంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నాడు, కాబట్టి అతని దయనీయస్థితిని గమనించి స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి డబల్ బెడ్ రూమ్ లేదా గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షలు ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పిస్తాడేమోనని ఎదురు చూస్తున్నాడు.

క్రీడా సమ్మేళనం ప్రారంభం

బిజినేపల్లి : తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాల నవోదయ విద్యాలయాల క్రీడల సమ్మేళనం గురువారం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రారంభమయ్యాయి. నాగర్ కర్నూల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బిజ్జాపల్లి మండల విద్యా శాఖాధికారి శ్రీ భాస్కర్ రెడ్డి, జిల్లా , సెక్రటరీ శ్రీ ప్రసాద్ గౌడ్ లు అతిథులుగా హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల జవహర్ నవోదయ విద్యాలయాల నుండి విచ్చేసిన క్రీడాకారులు, వారి ప్రతినిధుల సమక్షంలో అతిథులు క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి, శ్రీ ప్రసాద్ గౌడ్ , ప్రిన్సిపాల్ శ్రీ పి. భాస్కర్ కుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు .

ప్రజలను అప్రమత్తం చేయండి : కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : జిల్లా లో భారీ వర్షాలు ఉన్నందున కృష్ణానది పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్ అండ్ బీ , నీటిపారుదల ,రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రియదర్శిని జూరాల డాం ద్వారా కిందకు వదిలే సమయంలో నది పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పటివరకు ఎన్ని టీఎంసీల నీరు వచ్చాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆల్మట్టి నారాయణపూర్ డ్యాముల ద్వారా జూరాల ప్రాజెక్టుకు వచ్చే వరద నీరు ఇప్పటికి ఎన్ని గేట్లు తెరిచి కిందకు వదిలారని అడిగారు. ఇప్పటికే ఐదు గేట్ల ద్వారా నీటిని కిందకు వదిలినట్లు సంబంధిత అధికారి కలెక్టర్‌కు వివరించారు. నది పరివాహ ప్రాంతాలలో చేపలు పట్టే వారిని వెళ్లకుండా బారికేడ్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నది ఆగ్రహారం, బీచుపల్లి ప్రాంతాలలో ఒకరు అధికారిని అక్కడే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేనాల్స్, ఆర్ అండ్ బీ రోడ్లు , ఎక్కడైనా ధ్వంసమైతే వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ ఎస్ఈ భాస్కర్, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు , రహీముద్దీన్ , సీఈవో ముసాయిదా బేగం , సీపీఓ లక్ష్మణ్ , డీపీఓ శ్యాంసుందర్, ఆర్ అండ్ బీ ప్రగతి, పీఆర్ఈఈ రామాంజనేయులు, ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్



జోగులాంబ గద్వాల : గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.15,600. కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500లు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఏవోకి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 22 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైందికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత మల్టీ పర్పస్ విధానం రద్దు, జీతాల కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన కార్మిక కుటుంబానికి రూ.10 లక్షల నష్ట పరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సహజ మరణం ఇన్సూరెన్స్ ఐదు లక్షలకు పెంచాలని, పీఎఫ్ ఈఎస్ఐ, ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు గ్రాట్యువిటీ , గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాల నిమిత్తం రూ.30 వేలు అందించి,8 గంటల పని దినాలు అమలు చేయాలని మూడు జతల యూనిఫామ్స్, సబ్బులు బట్టలు చెప్పులు , నూనెలు ఇవ్వాలని అన్నారు.అక్రమ తొలగింపులు,వేధింపులు అరికట్టా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి కార్తీక్ , సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వీవీ నరసింహ , ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బీ.ఆంజనేయులు ఐఎఫ్‌టీయూ నాయకులు బీచుపల్లి రాఘవేంద్ర, నాగరాజు , సీఐటీయూ జిల్లా నాయకులు బీ నరసింహ , లక్ష్మన్న , పీడీఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్ , జీపీ కార్మికులు తిమ్మప్ప, సుంకన్న లాల్ , భీమేష్ , మేరమ్మ , తిమ్మమ్మ ,మద్దమ్మ , లక్ష్మమ్మ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడి



జోగులాంబ గద్వాల : తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. గ్రామపంచాయతీ వర్కర్ల జేఏసీ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు (సీపీఐ పార్టీ కార్యదర్శి) బీ. ఆంజనేయులు గ్రామపంచాయతీ వర్కర్ల కలెక్టర్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 21రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతరం కలెక్టర్, జేసీ నిర్లక్ష్యం చేస్తూ..కార్మికుల దగ్గరకు రాకపోవడం తో కలెక్టర్ మెయిన్ ఎంట్రన్స్ లోకి చొచ్చుకెళ్లి ఆందోళన చేశారు. అనంతరం ఏఓకు వినతిపత్రం అందజేశారు.

హెల్ప్‌లైన్ ఏర్పాటు

జోగులాంబ గద్వాల : భారీ వర్షాల వలన ప్రజలకు ఏమైనా సమాచారం, తక్షణ సహాయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రభుత్వం నుంచి అత్యవసర సహాయంకు హెల్ప్ లైన్ నెంబర్ 7993499501ను సంప్రదించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- వ్యవసాయ సంయుక్త ఉపసంచాలకులు

ఉండవల్లి : గత పది రోజుల నుంచి కురుస్తున్న ముసురు వర్షాలకు పంటలు దెబ్బ తినకుండా నీటిని తొలగించి తగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సంయుక్త ఉప సంచాలకులు సక్రీ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని కంచుపాడు, ఉండవెల్లి , తక్కశిల తదితర గ్రామాలను సందర్శించి పంటలను పరిశీలించారు. రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తేజ, రాజేష్, రైతులు పాల్గొన్నారు.

పడిపోయిన ఇండ్లపై అధికారులు దృష్టి

ఉండవల్లి : మండలంలోని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసిస్తున్న కుటుంబ సభ్యులను ఇతర గృహాలకు తరలించేందుకు మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టారు.గురువారం మండలంలోని 16 గ్రామ పంచాయతీలో ఏడు కుటుంబాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరి గిందని అధికారులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు..తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపీ లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాణ,ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారిపద్మమ్మ, ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ సీఐగా ఎన్. రాజేందర్

మరికల్ : మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా గురువారం ఎన్.రాజేందర్" పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు సైబరాబాద్ కూకట్పల్లిలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ సీఐ గా ప్రమోషన్ పొంది ఐజీ ఆఫీస్ వెయిటింగ్ నుంచి బదిలీపై మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. గతంలో మరికల్ సీఐగా ఉన్న శ్రీకాంత్ రెడ్డి, నారాయణపేట జిల్లా ఎస్బీ సీఐగా బదిలీ అయ్యారు. మరికల్ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టి ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అంది ంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షించాలని సూచించారు. అనంతరం మారికల్ సీఐ రాజేందర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు.

మహిళలకు రక్షణ కల్పించాలి : పీడీఎస్‌యూ



ధన్వాడ : మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురుతంతంతంతంతంతవారం పాతపల్లి గ్రామంలో కేంద్రప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమానికి పీడీ ఎస్‌యూ జిల్లా నాయకులు కురు మూర్తి అధ్యక్షత వహించగా పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు బీ. బాలు పాల్గొని మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరుగుతున్న గొడవలో తక్కువ జాతికి(క్కుకి) చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేయడం యావత్ 140 కోట్ల భారతదేశ జనాభాను ప్రపంచ దేశాల ముందు తలదించుకునేలా చేసిందన్నారు.దేశంలో మహిళలకు రోజు రోజు రక్షణ కరవైందని పేర్కొన్నారు. మణిపూర్ రాష్ట్రంలో 30 రోజు లుగా జరుగుతున్న ఈ గొడవల లో మే 4న మహిళలను నగ్నంగా ఊరేగి ంచిన విషయం జరిగితే ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాతపల్లి గ్రామ సర్పంచ్ కృష్ణయ్య నాయ కులు వై .రాజు, పీడీఎస్‌యూ నాయకులు నరేష్, రాజశేఖర్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ, సీఐ , ఎస్ఐలు
- వర్షాల కారణంగా వేర్వేరుగా పరిశీలించి మాట్లాడిన పోలీసు అధికారులు





ఊట్కూర్/ నారాయణపేట టౌన్/ కోస్గి/ గట్టు : భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. డయల్ 100 కాల్స్ వస్తే వెంటనే స్పందించి ప్రజలకు సహకరించాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకి రావొద్దని పేర్కొన్నారు. గురువారం ఉట్కూరు పరిధిలోనీ పగిడిమర్రి, అమీన్పూర్ మధ్యలో గల రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు. అటూ..ఇటూ వాహనాలు, ప్రజలు వెళ్లకుండా ట్రాక్టర్‌ను అడ్డం పెట్టించి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా పరిధిలోని పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా 24/7 పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 , డయల్ 100కి ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. ప్రజలు చెరువులు, వాగులు, నదుల దగ్గరికి వెళ్లకుండా పోలీస్ అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, చెరువుల వద్దకు వెళ్లొద్దని సూచించారు.చెట్ల కింద,పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ముట్టుకోరాదని, చెరువులు, నాలాలు, నదులలోకి చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ముళ్ల కంచే, ట్రాక్టర్ వాగులకు అడ్డంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు . వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జీ ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటేందుకు సాహసం చేయరాదని సూచించారు. ఎస్‌బీ. సీఐ శ్రీకాంత్ రెడ్డి , ఆర్ఐ కృష్ణయ్య, ఎస్సై సురేష్ తదితరులు ఉన్నారు. కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకి రావద్దని సీఐ రవి బాబు , ఎస్సై విజయ్ కుమార్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని పల్ల బ్రిడ్జీ దగ్గర ఉన్న వాగును పరిశీలించి మాట్లాడారు. కోస్గి సీఐ జనార్ధన్ మాట్లాడుతూ కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా మండలం ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు అని అన్నారు. మండలంలోని లోద్దిపూర్, ముశ్రిపా, ముంగిమల్ల, బిజ్జారం వాగులను పరిశీలించి పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కోస్గి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందాలని సూచించారు. రానున్న రెండురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సూచించారు. గట్టు ఎస్ఐ నందికర్ మాట్లాడుతూ మండల, గ్రామాల గ్రామస్తులకు భారీ వర్షాలు కురుస్తున్నందున గ్రామంలోని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయాణాలు చేయరాదని తెలిపారు. రోడ్డు కల్వర్టు వద్ద వాగులు ప్రవహించే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయకూడదు. గ్రామంలోని రైతులు పొలాలకు వెళ్లకూడదు,పొలాల్లోని మోటర్లు, మోటార్ స్విచ్లు వాన వల్ల తడిసి ఉండటంతో వాటిని తాకరాదు. గ్రామంలోని ఇళ్లలో ఏదైనా మట్టి ఇల్లు, వానల వల్ల గోడలు తడిచిన ఇల్లులు ఉంటే,వాటిని ముందుగానే గుర్తించి, ఇంట్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. రోడ్డుపైన ఉన్నటువంటి వీధిలైట్ల స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను ఎవ్వరు తాకరాదు. ఎక్కడ ఏ ఇబ్బంది ఉన్నా అధికారులకు తెలియజేయాలి. ప్రతి గ్రామ సర్పంచులు ఇట్టి విషయాన్ని రేపు ఉదయం టామ్ టామ్ వేసి ప్రజలందరికీ తెలిసేలా చేయాలని సూచించారు.

జిల్లాలో డీఐజీ పర్యటన




జోగులాంబ గద్వాల : వార్షిక తనిఖీల్లో భాగంగా కోదండపుర్, మనోపాడ్ పోలీస్ స్టేషన్ లను, గద్వాల్ , శాంతి నగర్ సర్కిల్ కార్యాలయలను, డీఎస్పీ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం సందర్శించి తనిఖీ చేసిన జోగుళాంబ జోన్ డీ ఐ.జీ ఎల్.ఎస్. చౌహాన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ కోదండపూర్ , మనోపాడ్ పోలీస్ స్టేషన్‌ల ను, గద్వాల్ , శాంతి నగర్ సర్కిల్ కార్యాలయలను, డీఎస్పీ కార్యాల యం, జిల్లా పోలీస్ కార్యాలయాలను సందర్శించి రికార్డులు, పరిసరాలను, పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు.ముందుగా కోదండ పూర్ పోలీస్ స్టేషన్ దగ్గర గౌరవ వందనం స్వీకరించి సిబ్బంది ప్రాపర్ యూనిఫామ్ మెంటేనేన్స్‌ను పరిశీలించారు. కోదండ పూర్, మనోపాడ్ పోలీస్ స్టేషన్ లలో ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు . రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్ తదితర రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం శాంతినగర్, గద్వాల్ సర్కిల్ కార్యాలయాలను సందర్శించి తనిఖీ చేశారు. ఎస్పీ కె. సృజన డీఐజీకి మొక్క అంద జేసి స్వాగతం పలికారు. కార్యాలయాల తనిఖీల లో భాగంగా శాంతి నగర్, గద్వాల్ సర్కిల్ ల పరిధిలో నమోదు అవుతున్న గ్రేవ్ కేసుల వివరాలను, గత సంవత్సరం , 2018 ఎన్నికల సమయంలో సర్కిల్ ల పరిధిలో ఏ ఏ పోలీస్ స్టేషన్‌లో ఎన్ని కేసులు నమోదు అయ్యావి, ఎన్ని కేసులలో నిందితులకు శిక్షలు పడ్డవి, సర్కిల్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను శాంతి నగర్, గద్వాల్ సీఐ లను అడిగి తెలుసు కున్నారు. గద్వాల్ సర్కిల్ అవరణం లో మొక్కను నాటి కార్యాలయ అవరణ లో పచ్చదనం పెంపొందించాలని సూచించారు. ఎస్పీ కార్యాలయ తనిఖీ లో భాగంగా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, తదితర అంశాలను డీఎస్పీ పీ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో నిర్వహించే క్రైమ్ రిజిస్టర్, గ్రేవ్ కేస్ రిజిస్టర్ ,ఓ. ఈ రిజిస్టర్, మైనర్ పి. ఆర్ రిజిస్టర్, ఇన్స్పెక్షన్స్, విసిట్స్ రిజిస్టర్, %ఖీూా% రిపోర్ట్ రిజిస్టర్, టప్పల్ డెలివరీ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిట్స్ రిజిస్టర్ మరియు తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. అలాగే షీ టీం పర్ఫామెన్స్ రిజిస్టర్ లను పరిశీలించి రికార్డు ల మెంటేనేన్స్ నిర్వహణ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో డి . ఐ.జి గారు మాట్లాడుతూ స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ అధికారులకు రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. కమ్యూనిటీ పోలీసింగ్ మరియు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. శాంతి నగర్ సర్కిల్ కార్యాలయ తనిఖీ అనంతరం జోగుళాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా లో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ గారు తీసుకుంటున్న చర్యలపై డి . ఐ.జి గారు సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో జరుగబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులను, సిబ్బందిని సమాయత్తం చేస్తూ గత ఎన్నికలలో జరిగిన అనుభవాలను బేరీజు వేసుకొని ఇన్సిడెంట్ ఫ్రి గా ఎన్నికల్లో జరిగేందుకు ఇప్పటి నుండే కృషి చేయాలనీ జిల్లా ఎస్పీకీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సాయుధ దళ డీఎస్పీ పీ.ఇమ్మనియోల్, కార్యాలయ ఏ.ఓ సతీష్ ,శాంతి నగర్ సీఐ శివ శంకర్, గద్వాల్ సీఐ శ్రీనివాస్ , ఎస్బి ఇన్స్పెక్టర్ శివ కుమా, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ రామ స్వామి ,కోదండ పూర్ ఎస్సై కృష్ణ , మనోపాడ్ ఎస్సై రాము కొండూరు, సీసీ అశోక్ గౌడ్, గద్వాల్ సర్కిల్ ఎస్సైలు ఆనంద్ , వెంకటేష్ , శ్రీకాంత్, నందికర్, కళ్యాణ్ కుమార్, శివానంద గౌడ్ జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టర్లను తొలగించాలి

- మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం

కోస్గి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు రైతులకు ఉచిత కరెంటు అందించేందుకు కృషి చేస్తుంటే... సంబంధిత విద్యుత్ కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని వారి కాంట్రాక్టర్లను తొలగించాలని గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీర్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మందికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయన్నారు. ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే అందిస్తుంది. రైతులకు ఇవ్వకుండా సంబంధిత కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని సభ్యులు విద్యుత్ అధికారులను నిలదీశారు. వెంటనే వారి కాంట్రాక్టర్లను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం నుండే అంగన్వాడీ పాఠశాలలకు పాలు,గుడ్లు సరుకులు, సకాలంలో అందడం లేదని అంగన్వాడీ టీచర్లకు మెమోలు ఇచ్చేముందు స్థానిక ప్రజాప్ర తినిధులకు తెలియజేయాలని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా సంబం ధిత ఇరిగేషన్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ వికలాంగుల కోట కింద మండల పరిధిలోని భక్తిమల్లా గ్రామానికి చెందిన వెంకటయ్య కు 1,20,000 చెక్కు, అమీన్ కుంట్ల గ్రామానికి చెందిన అంజలయ్యకు రూ.80 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, వాయిస్ ఎంపీపీ సాయిలు, ఎంపీడీవో వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం తగదు



నారాయణపేట టౌన్ : ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం తగదని సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్ మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి లపై బీజేపీ సీనియర్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని,పనులు చేసే వారిపై బీజేపీ నాయకులకు నిందలు మోపడం అలవాటే అని అన్నారు. ఎక్కడైనా నారాయణపేట ఎమ్మెల్యే ముడుపులు తీసుకున్నట్లు ఆధారాలు నిరూపిస్తారా అని ప్రశ్నించారు. గతంలో కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం ఉండేదని, అప్పుడు నోరు మెదపని వీరు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని అన్నారు. ఇకమీదట నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, బండి శివరాం రెడ్డి, బోయ లక్ష్మణ్, అమిరుద్దీన్, దొడ్డి కథలప్ప (కార్తీక్), జీ. వినోద్, శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మహిళా సంఘాల మద్దతు

జోగులాంబ గద్వాల : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలిపారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి నేతృత్వంలో గద్వాల, గట్టు, మల్దకల్ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు సీఎం కేసీఆర్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపి పార్టీకి అండగా ఉంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు సంగీత, బీఆర్ఎస్ పార్టీ నాయరాలు రాధా మధుమతి, మహిళా లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



గట్టు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ కోరారు. గురువారం మండలంలోని తుమ్మల పల్లె ,ముచ్చోనిపల్లె గ్రామాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ పర్యటించారు. గ్రామాలలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీటి నిల్వతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లె గ్రామస్తులు అర్హులైన వారందరికీ పెన్షన్లు అందడం లేదని,గ్రామ పంచాయతీ ఆఫీస్ వెనకాల జమ్ము మలచి నీటి నిల్వ తో దోమల వల్ల రోగాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అంగన్వాడీ టీచర్ లేదని అన్నారు. ముచ్చోని పల్లె గ్రామస్తులు సైతం రేషన్ డీలర్ గ్రామంలో లేక బియ్యం కోసం పక్క గ్రామాలకు వెళుతున్నట్లు, బస్సు సౌకర్యం లేదని, ప్రభుత్వ పాఠశాలశిథిలావస్థలో ఉన్నదని అన్నారు.గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ వెంటనే ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేదాకా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, వెంకట్ రాములు తిమ్మప్ప లక్ష్మన్న, ప్రేమ్ రాజు, పరశురాముడు,ఆశన్న, అమరేష్, మల్దకల్, అడవి ఆంజనేయులు,కృష్ణ జగదీష్ తిమ్మప్ప భీముడు రామలింగ, రామకృష్ణ తిమ్మప్ప గౌడు నరసింహులు, లింగన్న వినోదు నరేంద్ర తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇంటి గోడ

ఊట్కూర్ : గత వారంరోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో శిథిలావస్థలోకి చేరిన మట్టి ఇళ్ల కూలిపోయాయి. గురువారం తెల్లవారుజామున మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో ఎస్ ఎం. అన్వర్‌కు చెందిన మట్టి ఇల్లు గోడ కూలిపోయింది. వర్షం ఇలాగే కురిస్తే ఇల్లు పూర్తిగా కూలిపోయే అవకాశం లేకపోలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీటితో ఇల్లు మొత్తం మిత్త పడిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు.

గుంతకల్ రైల్వే సమావేశంలో..

రైల్వే బోర్డు మెంబర్, ఎమ్మెల్యే బండ్ల

జోగులాంబ గద్వాల : ఆంధ్రప్రదేశ్ లోని అనంతపూర్ జిల్లా గుంతకల్ రైల్వే జంక్షన్ వద్ద గురువారం జరిగిన గుంతకల్ రైల్వే బోర్డు సమావేశానికి గద్వాల ఎమ్మెల్యే, రైల్వే బోర్డు మెంబర్ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. గద్వాల లోని రైల్వే సమస్యలను గద్వాల ఎమ్మెల్యే , రైల్వే బోర్డు మెంబర్ రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గంలోని రైల్వే స్టేషన్‌లో ఉన్న సమస్యలను త్వరగా అన్ని సౌకర్యాలను కల్పించాలని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్‌లో అన్ని వసతులను కల్పించాలని కోరారు. గద్వాల మీదుగా వెళ్లే ఎక్స్ప్రెస్ రైలు స్టాప్ కల్పించాలని రైల్వే బోర్డు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సర్పంచులు రఘువర్ధన్‌రెడ్డి, శివరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల సవారీ

ఊట్కూర్ : మొహర్రం సందర్భంగా మండలంలోని చిన్న పొర్ల , బిజ్వార్ గ్రామాల్లో గురువారం తెల్లవారుజామున నుంచి మధ్యాహ్నం వరకు ఇమామే కాసిం పీర్ల(సవారి) ఊరేగింపు నిర్వహించారు. హైదరాబాద్, మహబూబ్ నగర్, నారాయణపేట, రాయిచూర్ తదితర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు, ప్రజలు పాల్గొని తమతమ మొక్కుబడులు చెల్లించుకున్నారు . చిన్న పొర్ల గ్రామానికి ఎడవెల్లి గ్రామం నుంచి ఇమామే కాసీం పీర్లు వస్తాయి .. రెండు గ్రామాల భక్తులు, ప్రజలు కులమతాలకు అతీతంగా ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భాజాభజంత్రీలతో అలై బలై ఆడుతూ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభ కరపత్రాల విడుదల

నర్వ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అరుంధతి భవనం వద్ద ఈ నెల 29న (శనివారం) జరిగే దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభ కరపత్రాలను గురువారం నర్వ మండల మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నర్వ అధ్యక్షులు దండు అయ్యప్ప తెలంగాణ దళిత జర్నలిస్టు ఫోరం నర్వ మండల అధ్యక్షుడు మల్లన్ కోటి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజ్‌ల ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు మేతరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

జోగులాంబ గద్వాల : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ శ్రీధర్ రెడ్డి కలెక్టర్‌ను కోరారు. గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా తపస్ అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ రెడ్డి ,ఐ. శ్రీధర్ రెడ్డి, నల్లారెడ్డి, మహేందర్,నాగరాజు, ప్రవీణ్, జగన్మోహన్ రెడ్డి, మల్లికార్జున్,శ్రీకాంత్,లక్ష్మీనారాయణ,సుంకన్న,భాస్కర్, మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం జరుపుకోవాలి : సీఐ



నారాయణపేట టౌన్ : మొహర్రంను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సీఐ రవి బాబు గురువారం నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై విజయ్ కుమార్‌తో కలిసి హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్డీవో

ఉండవల్లి : నూతనంగా బాధ్య తలు చేపట్టిన గద్వాల ఆర్డీఓ చంద్రకళ గురువారం అలం పూర్ నియోజ కవర్గ ఎమ్మెల్యే అబ్రహ ంను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అంది ంచారు. అనంతరం పలు సమస్యలపై ఎమ్మె ల్యేకు వివ రించారు.